క్లుప్తంగా

ఇద్దరిపై కేసు నమోదు

రాజాపేట : మండలంలోని నర్సాపురంలో గోవును వధించిన విషయంలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ అనీల్‌కుమార్ శుక్రవారం తెలిపారు. పండుగ సందర్భంగా గ్రామంలో గోవును వధించిననట్లు డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం రావడంతో సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ లభించిన గోవు మాంసాన్ని సీజ్ చేసి పోస్టుమార్టం చేశారు. ఈ సందర్భంగా గోవధకు కారణమైన గ్రామానికి చెందిన నర్సయ్య, యాదగిరిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బెల్టుషాపుల నిర్వాహకులపై కేసు నమోదు

రాజాపేట : అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపుల యజమానులపై కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ అనీల్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మండలంలోని దూదివెంకటాపురం, రేణికుంటలో అక్రమంగా మద్యం విక్రహిస్తున్న ఇద్దరు వ్యక్తుల ద్వారా పోలీస్ సిబ్బంది దేవేందర్, రాజూనాయక్‌లు 18లీటర్ల మద్యాని స్వాధీనం చేసుకొని విక్రయదారులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

లారీ డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

సంస్థాన్ నారాయణపురం : శ్రీ దుర్గామాతా లారీ డ్రైవర్స్ యూనియన్ సంస్థాన్ నారాయణపురం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండ వినయ్, ఉపాధ్యాక్షుడిగా గోల్లూరి శ్రీశైలం, వనమోని గోపాల్, ఎడ్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా దూసరి శ్రీశైలం, కోశాధికారిగా రేవన్‌పల్లి అంజనేయులు, ప్రచార కార్యదర్శి బోయిని శ్రీని, సలహదారుగా కడారి ఐలయ్యతో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.

గుండెపోటుతో లైబ్రేరియన్ మృతి



కట్టా నాగయ్య(ఫైల్)

రామగిరి(నల్లగొండ): జిల్లా గ్రంథాలయంలో అసిస్టెంట్ లైబ్రేయన్‌గా విధులు నిర్వర్తిస్తున్న కట్ట నాగయ్య (55) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. వివరాలు.. కట్ట నాగయ్య దసరా పండుగకు తన స్వగ్రామం వలిగొండ మండలం నాగారం గ్రామానికి వెళ్లాడు. కుటుంబ సభ్యులతో కలిసి గురువారం అర్ధరాత్రి వరకు వేడుకలు జరుపుకున్నారు. తెల్లవారుజామున అకస్మాత్తుగా గుండెలో నొప్పి వస్తోందని కుటుంబ సభ్యులకు చెప్పి కొద్ది నిమిషాల్లోనే చనిపోయాడు. నాగయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నాగయ్య మృతదేహానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.హఫీజ్‌ఖాన్, మాజీ చైర్మన్ రేగట్టి మల్లికార్జున్‌రెడ్డి, గ్రంథాలయ సిబ్బంది నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగారంలో అంత్యక్రియలు పూర్తి చేశారు.

ప్రలోభాలు పెట్టే పార్టీలకు ఓటు వేయొద్దు

మునుగోడు: ఓటర్లను ప్రలోభాలు పెట్టే పార్టీలకు ఓటు వేయవద్దని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం కోరారు. శుక్రవారం మునుగోడులోని సీపీఎం కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ నియోజకవర్గ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యం ప్రజల సమస్యల కోసం, పేదరిక నిర్మూలన కోసం పనిచేసే సీపీఎం ఈ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీచేస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేష్, మునుగోడు, మర్రిగూడ, చండూరు మండలాల కార్యదర్శులు సాగర్ల మల్లేష్, ఏర్పుల యాదయ్య, జేర్రిపోతుల ధనంజయ్ గౌడ్, నాయకులు మిర్యాల భరత్ కుమార్, యరసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ యూత్ కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

సంస్థాన్ నారాయణపురం : హనుమాన్ యూత్ సంస్థాన్ నారాయణపురం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బచ్చనగోని కిరణ్‌కుమార్, ఉపాధ్యాక్షులుగా సురిగి వెంకటేశం, వీరమళ్ల వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా పందుల కార్తిక్, కోశాధికారిగా ఆవుల రాజు, సహాయ కార్యదర్శిగా చింతల గణేష్, ప్రచార కార్యదర్శి వీరమళ్ళ అరుణ్, గౌరవ సలహదారుగా మారగోని శంకర్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, తదితరులు



చౌటుప్పల్ : దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని పోచంపల్లి, రేవణల్లి, ముక్తాపూర్, భీమనపల్లి, రాంలింగంపల్లి, పెద్దగూడెం, గౌస్‌కొండ గ్రామాల్లో దుర్గాకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల అనంతరం శుక్రవారం దుర్గాదేవి శోభాయాత్రను కనులపండువగా నిర్వహించారు. డప్పువాయిద్యాలు, యువకుల నృత్యాలు, మహిళల కోలాటాల మధ్య అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. కాగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చౌటుప్పల్ : శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు ముగిశాయి. అందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గాదేవి మండపాల వద్ద శుక్రవారం మహిళలు వడిబియ్యం పోశారు. ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన రథాలపై విగ్రహాలను ప్రతిష్ఠించి డీ జే చప్పుళ్లు, బ్యాండ్ మేళాలు, కోలాట ప్రదర్శనల నడుమ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానికంగా ఉన్న చెరువులు, కుంటలలో నిమజ్జనం చేశారు.

రాజాపేట : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత శోభాయాత్ర శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రులు దుర్గామాతకు పూజలు నిర్వహించిన సాయంత్రం వేళలో ప్రత్యేక అలంకరించిన వాహనంపై ప్రతిష్ఠించి



రాజాపేటలో..

విద్యుత్ దీపాలతో, డీజే చప్పుల మధ్య గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో శోభాయాత్రను నిర్వహించారు. అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

గుండాల : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో, మండల కేంద్రంలో దుర్గామాత శోభాయాత్ర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది ప్రత్యేక పూజలు చేసి అనంతరం స్థానిక చెరువులలో దుర్గామాతను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల వెంకన్న, యాదగిరి, బాలకృష్ణ, సోమాచారి, ఆవుల సాయి, శ్రీకాంత్, అనిల్, మత్స్యగిరి, ప్రసాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సంస్థాన్ నారాయణపురం, జనగాం, సర్వేల్, గుడిమల్కాపురం, వావిళ్లపల్లి తదితర గ్రామాలలో ప్రతిష్ఠించిన దుర్గాదేవీ శోభాయాత్రను శోభాయమానంగా నిర్వహించారు. దుర్గాదేవికి మహిళలు వడిబియ్యం పోశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభాయాత్రను నిర్వహించారు. యువకులు నృత్యాలు చేశారు. అమ్మవారి చీరలను వేలం వేశారు. ఎన్.శ్రీనివాస్, తండ శ్రీనివాస్‌లు, బోంగు రఘు, తోటాచారి, రమేష్, తండ నర్సింహ్మ, భాస్కర్, సుధాకర్, రవి, యాదయ్య, శ్రీను, రాంచరణ్, అర్చకుడు కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



గుండాలలో..

వలిగొండ : మండలకేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాతకు తొమ్మిది రోజు భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. శుక్రవారం భారీగా పూలమాలలతో అలంకరించిన వాహనంలో డప్పుచప్పుళ్లతో డోలు వాయిద్యాలతో ఊరేగించి అమ్మవారిని గంగవడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురం : జనగాంలో..



భూదాన్‌పోచంపల్లిలో..



వలిగొండలో..

మెజార్టీ స్థానాలు గెలుచుకోవాలి



మాట్లాడుతున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహేశ్

భూదాన్‌పోచంపల్లి : వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ స్థానాలను గెలుచుకొని సత్తా చాటాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహేశ్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. కాగా ఈనెల 12న పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో మండలం నుంచి వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీజేపీలోకి భారీగా చేరబోతున్నారన్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి కార్యకర్త పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎన్నం శివకుమార్, చిక్క కృష్ణ, సుర్కంటి రంగారెడ్డి, గంజి బస్వలింగం, చెరుకు వెంకటేశ్, మేకల చొక్కారెడ్డి, ఏలే శ్రీనివాస్, తండ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

లాల్‌బహదూర్ శాస్త్రి ఆశయ సాధనకు కృషిచేయాలి



లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రాజాపేట : భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. గురువారం లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ప్రధాన మంత్రి దేశానికి చేసిన సేవలు కొనియాడారు. దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర కీలమన్నారు. రెండో ప్రధానిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలోను ఆయన పాత్ర ముఖ్యమైనదన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జూకంటి ప్రవీణ్‌కుమార్, మంచాల భద్రయ్య, సట్టు తిరుమలేష్, రేగు సిద్దులు, సంగెం మధు, సంతోష్, సంపత్ పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శ

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన మాజీ కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్ గౌడ్ మాతృమూర్తి వీరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి వీరమ్మ కుటుంబాన్ని సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విజయరమేష్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, రైతు బంధు మండల మాజీ కోఆర్డినేటర్ కొండా సోంమల్లు, కుటుంబ సభ్యులు దబ్బెటి ముత్యాలు, నారాయణ, శ్రీనివాస్, సందీప్, నితిన్‌లను పరామర్శించారు.



వీరమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కంచర్ల రామకృష్ణారెడ్డి

ఘనంగా విజయదశమి వేడుకలు



భూదాన్‌పోచంపల్లి : రావణాసుర వధ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



భువనగిరి : గాంధీ నగర్‌లో నిర్వహించిన రావణ దహనం



రామన్నపేట : వెల్లంకిలో శమీపూజ నిర్వహిస్తున్న గ్రామస్తులు



చౌటుప్పల్ : రావణాసుర వధ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు, సీఐ



ఆత్మకూరు(ఎం)లో..



మోత్కూరులో..



సంస్థాన్ నారాయణపురంలో..



రాజపేట : రేణికుంటలో ..

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని టేకులసోమారం, పహిల్వాన్ పురం, కంచనపల్లి, రెడ్లరేపాక గ్రామాల్లోని బునాదిగాని కాల్వ ద్వారా నిండిన చెరువులను ఆయన పరిశీలించారు. అనంతరం చెరువు వద్ద పూజలు చేసి మాట్లాడారు. ఈ ప్రాంత రైతుల కళలు సాకారం చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం సాగునీటి కాల్వలకు వందల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. బునాదిగాని చెరువుతో పాటు గొలుసుకట్టు చెరువులు రెడ్లరేపాక కంచనపెల్లి, టేకులసోమారం, రెడ్లరేపాక గ్రామాలకు కాల్వల ద్వారా నీరు అందించి చెరువులు నింపి ఈ ప్రాంత రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భీమానాయక్, పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, చేగూరి మల్లేశం, గుర్రం లక్ష్మా రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, పలుసం సతీష్, బత్తిని సహదేవ, నోముల మల్లేశం, యాదయ్య, తుమ్మల శ్రీనివాస్, మాద శంకర్, లింగ స్వామీ, పవన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రఘుపతిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

వలిగొండ : జక్క రఘుపతిరెడ్డి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లిలో రఘుపతిరెడ్డి సంతాపసభలో ఆయన పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. రఘుపతిరెడ్డి గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి, నిరుపేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సాయం, నిరుద్యోగ యువతకు చేయూత, గ్రామాభివృద్ధి, విద్యా అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేందర్ రెడ్డి, రవీందర్రెడ్డి, తోట రేణుక ప్రభాకర్ రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి, పాండరి, శంకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుధాకర్, వెంకటేశం, లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.



వలిగొండ : పహిల్వాన్‌పురంలో చెరువు వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌రెడ్డి

గుండాల : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు సత్తాచాటాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పింగళి విజయ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఇరు ప్రభుత్వాలలో పేదలకు ఒరిగిందేమి లేదని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, సిహెచ్.మారయ్య, సురేష్, చంద్రశేఖర్, నాగిరెడ్డి, శ్రీకాంత్, వివాకర్‌రెడ్డి, బాలరాజు, రుద్రయ్య, శ్రీను, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్లుగా కలిసికట్టుగా దసరా వేడుకలు

మోత్కూరు : మండలంలోని పాడిచేడు గ్రామంలో రెండేళ్లుగా అఖిల పక్షం ఆమోదంతో దసరా పండుగను ఒక్కటిగా జరుపుకున్నారు. కొన్నేళ్లుగా గ్రామంలో రెండు వర్గాలుగా విడిపోయి వేర్వేరుగా దసరాను జరపుకునే వారు. గతేడాది చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు చొరవతో గ్రామపెద్ద మనుషులతో చర్చించి కలిసి జరుపుకోవాలని సూచన మేరకు ప్రశాంతంగా నిర్వహించుకున్నారు. అదే మాదిరిగా ఈసారి కూడ గ్రామంలో అన్ని రాజకీయ పక్షాల ఆమోదంతో దసరా పండుగను ఒక్కటిగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంగాల సత్యనారాయణ, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు పేలపూడి మధు, లెంకల భిక్షం, నాయకులు పేలపూడి సత్యనారాయణ చౌదరి, కాసోజు శ్రీకాంతాచారి తల్లిదండ్రులు శంకరమ్మ, వెంకటాచారి, బండ లింగయ్య, కొప్పె వెంకన్న, మల్లం అనిత పాల్గొన్నారు.



పాడిచేడులో దసరా వేడుకల్లో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

మహాత్మాగాంధీకి నివాళి



వలిగొండ : గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి



ఆత్మకూరు(ఎం)లో..



భువనగిరి : గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మాజీ మంత్రి దామోదర్‌రెడ్డికి నివాళి



చౌటుప్పల్ : రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



మోత్కూరు : దామోదర్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : అనారోగ్యంతో మృతిచెందిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతదేహంపై శుక్రవారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల నివాళులర్పించారు. హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు వెళ్తున్న అంబులెన్స్‌ను పట్టణంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్ వద్ద ఆపారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ ప్రాంతంతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబు, నాయకులు పెద్దగోని రమేష్, చెరుకు లింగస్వామి, వర్కాల రాము, మహేష్, జంగయ్య, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంతో పాటు పాడిచేడులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతచెందగా ఆయన చిత్రపటానికి గురువారం ఆపార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రుగౌడ్, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, పేలపూడి సత్యనారాయణ చౌదరి, మాజీ సర్పంచ్ లెంకల భిక్షపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ సమీర్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కారుపోతుల వెంకన్న, పర్రెపాటి యుగేందర్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మాజీ మంత్రి దామోదర్‌రెడ్డికి మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం రాంరెడ్డి దామోదర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మడంల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి సోమన్న, నారగోణి అంజయ్య, బాలెంల విద్యాసాగర్, ఇటికాల చిరంజీవి, కందారి రమేష్ పాల్గొన్నారు.

భువనగిరి : మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, పి వెంకటేశ్వర్లు, పిట్టల బాలరాజ్, రవీందర్, లాల్‌రాజ్, ప్రకాష్, ఉపేందర్, ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.